ఆర్‌బిఐ/2005-06/282

డిబిఒడి. బిపి. బిసి. నం. 56/21.01.001/2005-06

అన్ని వాణిజ్య బ్యాంకుల యొక్క ఛైర్మన్/చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లకు

(ఆర్‌ఆర్‌బిల మినహా)

ఆర్యా,

## అకౌంట్‌పేయీ చెక్కుల వసూలు

## థర్డ్ పార్టీ ఖాతాకు నగదును జమ చేయడం పట్ల నిషేధం విధింపు

అకౌంట్ పేయీ చెక్కును పేయీ తరపున వసూలు చేయవలసి ఉంటుందని బ్యాంకులకు తెలుసు. ఈ విషయంలో, బ్యాంకుల పేరిట అకౌంట్ పేయీ చెక్కులు వ్రాయబడినపుడు మాచే జారీ చేయబడిన సర్క్యులర్ డిబిఒడి. నం. బిసి. 23/21.01.001/92 తేదీ. సెప్టెంబరు 9, 1992లో పేర్కొన్న ప్రకారం, తమ పేరిట ఇతర బ్యాంకులు చెక్కులను వ్రాసి, 'అకౌంట్ పేయీ' అన్న సూచనతో, సంబంధిత పేయీలుగా సూచింపబడినవారి ఖాతాలకు, చెక్కులను వ్రాసిన వారి నుండి సరైన ఆదేశాలు లేకుండా చెల్లింపులు చేయబడినట్లయితే, బ్యాంకులు సదరు అనధీకృత చెల్లింపుకు, సొంత నష్ట భయానికి బాధ్యత వహించవలసి ఉంటుంది.

2. ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్(ఐపిఒ) పద్ధతిని ఇటీవల కొంతమంది దుర్వినియోగం చేసినట్లుగా ఈ విషయంలో సెబి కి నివేదికలు రావడంతో ఈ వ్యవస్థ యొక్క మోసపూరిత నిర్వహణకై వివిధ వర్గాల వారు ఎన్నుకొన్న కార్య విధానాన్ని నిర్ధారించడానికి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వివరణాత్మకంగా సమాచార సేకరణను జరిపింది. పై నిబంధనలకు విరుద్ధంగా బ్యాంకులు, వైయక్తిక అకౌంట్ పేయీ రిఫండ్ ఆదేశాల ప్రకారం నగదును ఖాతాదారుల వైయక్తిక ఖాతాలకు బదులుగా డి.పి. ప్రొవైడర్స్ యొక్క సహ సభ్యుల అభ్యర్థన మేరకు బ్రోకర్ల ఖాతాలకు జమ చేస్తూ ఉండటాన్ని గమనించడమైంది. ఈవిధమైన చర్యలు మోసపూరితమైన చెల్లింపులకు దారితీసి అక్రమ చర్యలకు స్థానం కల్పిస్తున్నాయి. అకౌంట్ పేయీ చెక్కుల వసూలుకు నిర్ణయించిన విధానాన్ని బ్యాంకులు తప్పుదారి పట్టించకపోతే, ఇటువంటి మోసపూరిత వ్యవహారాలకు పాల్పడటం అసంభవం అవుతుంది. ఈవిధంగా తప్పుదారికి మళ్ళించటం అనేది బ్యాంకుకు అనేక రకాలుగా నష్టాన్ని తెచ్చి పెట్టేదిగా ఉన్నందువల్ల ఒక బలమైన మార్కెట్ విధానంగా మంచి మార్గం వైపు మళ్ళించడానికి వీలు కాదు.

3. న్యాయపరమైన అవసరాలు మరియు ప్రత్యేకంగా పరపతి నెగోసియేబుల్ ఇన్స్ట్రుమెంట్ చట్టం యొక్క ఉద్దేశం ప్రకారం, అనధీకృత వసూళ్ళ యొక్క బాధ్యతలకు సంబంధించిన భారాన్ని బ్యాంకులు మోయవలసి రావడం వల్ల, బ్యాంకింగ్ విధానాల యొక్క సమగ్రత మరియు సామర్థ్యం లోపించి ఇటీవల పునరావృతమవుతున్నట్లుగా గమనించిన తప్పుడు లావాదేవీలను నివారించడానికి, రిజర్వు బ్యాంకు 'అకౌంట్ పేయీ' చెక్కును పేయీ ఖాతాలో తప్ప మరి ఎవరి ఖాతాలోను బ్యాంకులు జమ చేయడాన్ని నిషేధించే విషయాన్ని పరిశీలించింది.

4. చెక్కు వ్రాసిన వ్యక్తి/పేయీ, పేయీ ఖాతాకు కాక మరి ఏ ఇతర వ్యక్తి ఖాతా కైనా సంబంధిత వసూలు నగదును జమ చేయవలసిందిగా సూచించినట్లయితే, ఆ సూచన 'అకౌంట్ పేయీ' చెక్కు యొక్క ఉద్దేశిత లక్షణానికి భంగం కలిగించేదిగా ఉంటుంది కాబట్టి, బ్యాంకు చెక్కు వ్రాసిన వ్యక్తి/పేయీని సదరు చెక్కుపై వ్రాసిన అకౌంట్ పేయీ ఆదేశాన్ని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరాలి. ఈ సూచన ఒక బ్యాంకు చేత, మరొక బ్యాంకులో చెల్లింపుకై వ్రాయబడిన చెక్కు విషయంలో కూడా వర్తిస్తుంది. బ్యాంకు సర్క్యులర్ డిబిఒడి నం. బిసి. 23/21.01.001/92, సెప్టెంబర్9, 1992లో పేర్కొన్న ఆదేశాలను ఈ మేరకు సవరణ చేయడం జరిగింది.

5. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 యొక్క సెక్షన్ 35 ఎ లోని నిర్ధారిత అధికార అనువర్తనలను అనుసరించి జారీ చేయబడినది.

మీ విశ్వాసపాత్రుడు

(ఆనంద సిన్హా)

ఎక్జిక్యూటివ్ డైరెక్టర్